# BLOOD DONATION CAMP ON 18th July, 2017

On 18th July 2017, a blood donation camp was organized by Red Ribbon Club in association with NSS and NCC units. The camp was inaugurated by Dr. V. Narayana Rao, Principal, KBN College. 60 members donated blood. In this camp Red Cross Doctor Dr. Madhan Mohan, NSS Programme Officers – Sri V. Seshagiri Rao & Sri M. Sambasiva Rao, NCC – ANO, Lt. Col. KPT Vijaya Bhaskar,RRC Convenor Sri. M. Venkateswara Rao participated.

## BLOOD DONATION CAMP ON 18TH JULY, 2017

### కేబీఎన్‌లో రక్తదానం

రక్తదానం ప్రాణదానంతో సమానమని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరావు అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్‌లో కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) రెడ్ రిబ్బన్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ వైద్యుడు మదన్‌మోహన్, అకడమిక్ డైరెక్టర్ జె.పాండురంగారావు, ఎన్ఎస్ఎస్ యూనిట్ పీవో ఎం.సాంబశివరావు, రెడ్ రిబ్బన్ క్లబ్ అధ్యాపకుడు ఎం.వి.శ్రీనివాసరావు, విజయభాస్కర్, విజయబాబు పాల్గొన్నారు. -వన్‌టౌన్





రక్తదానం చేస్తున్న విద్యార్థులు

### రక్తదానం ప్రాణదానంతో సమానం

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** రక్తదానం ప్రాణదానంతో సమానమని కారపర్తి భవనారాయణ కళాశాల ప్రిన్సిపల్ నారాయణరావు అన్నారు. ఎన్ఎస్ఎస్, రెడ్‌రిబ్బన్ క్లబ్ సంయుక్తాధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రమాదాలు, అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. అలాంటి వారి ప్రాణాలను కాపాడేందుకు రక్తం అత్యంత కీలకమన్నారు. ప్రతి ఒక్కరూ రక్త దానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకు వైద్యులు మన్ మోహన్‌సింగ్, సాంబశివరావు, శ్రీనివాసరావు, విజయభాస్కర్, విజయబాబు, తదితరులు పాలొన్నారు.

### రక్తదానం ప్రాణదానంతో సమానం



రక్తదాన శిబిరంలో పాల్గొన్న దాతలు

**ప్రజాశక్తి-వన్‌టౌన్**

రక్తదానం ప్రాణదానంతో సమానమని కెబిఎన్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ వంగల నారాయణరావు అన్నారు. కెబిఎన్ కాలేజీ జాతీయసేవా పథకం (ఎన్ఎస్ఎస్), రెడ్ రిబ్బన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని మంగళవారం కాలేజీ ఆవరణలో నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని ప్రిన్సిపల్ ప్రారంభించి మాట్లాడుతూ సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందిన సమాజంలో రక్తనికి మాత్రం ప్రత్యామ్నాయం కనుగొనలేకపోయారని తెలిపారు. రక్తం అంతటి విలువైందని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందకపోతే ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందన్నారు. రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ వైద్యులు మధన్‌మోహన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్త దానం చేయడానికి ముందుకు రావాలని తెలిపారు. కార్యక్రమంలో కాలేజీ విద్యార్థులు రక్తదానం చేయగా కాలేజీ అకడమిక్ డైరెక్టర్ జె.పాండురంగారావు, ఎన్ఎస్ఎస ్ యూనిట్ 1, 2 యూనిట్ల పివోలు ఎం.సాంబశివరావు, వి.శేషగిరిరావు, రెడ్ రిబ్బన్ క్లబ్ అధ్యాపకులు ఎం.వి.శ్రీనివాసరావు, విజయ్‌భాస్కర్, విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

Wed, 19 July 2017
epaper.prajasakti.com//c/20670060